ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Address

Samaj Kalyan (R.L. 78)
(P. O) Katri sarai (Gaya)

కాయకల్ప చికిత్స

ఈ చికిత్సవలన 3 లేక 4 మాసములలో జుట్టు రాలిపోవుట ఆగిపోయి, దట్టముగా వెంట్రుకలు పెరుగును. అకాలములో నెరసినవెంట్రుకలు నల్లబడును. చత్వారం తొలగిపోయి కండ్లజోడుతో నిమిత్తములేకుండామంచి చూపు వచ్చును. కదలిపోయిన పండ్లు మరల బిగిసిపోవును. తల్లి గర్భమునుండి జన్మించినప్పుడు దేహమునకు ఏ రంగు వున్నదో మరల ఆ రంగువచ్చి సౌందర్యము అభివృద్ధియగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రూ 4-00లు యం.ఓ పంపవలయును.

మేనేజరు

శ్రీ యోగాశ్రమ్,
పెదవాల్తేరు,
విశాఖపట్టణము-17.

సురేష్‌ను వాళ్ళ చెలెలికి పరిచయం చేస్తున్నప్పుడు ఆమె మీది నుంచి చూపులు మరలించుకోలేక పోయాడు సురేష్. ప్రబంధనాయకి లాంటి ఆమె రూపాన్ని పదేపదే దొంగ చాటుగా చూస్తుండి పోయాడా రోజంతా సురేష్. మరుసటి రోజు జబల్‌పూర్ అంతా చూపించాడు మధు. జబల్‌పూర్‌కు ప్రక్కన నర్మదా నది వద 'బేడాఘాట్' అనే సుందరమైన ప్రదేశం వుంది. దానిని కూడా సురేష్‌కు చూపెట్టాడు.

మరుసటి రోజు గంగా-కావేరీ ఎక్స్‌ప్రెస్‌లో వారణాసికి తీసుకపోయి అక్కడ గంగానదిని, కాశీవిశ్వనాథుని గుడిని బెనారస్ యూనివర్శిటీని యింకా చాలా చాలా ప్రదేశాలను సురేష్‌కు చూపెట్టాడు మధు. సురేష్‌చేత పైసా కూడా ఖర్చు కానీయకుండా అన్ని ఖర్చులు తనే భరించాడు మధు. చివరకు అయిదారు రోజుల తరువాత తిరుగు ప్రయాణంలో ట్రైన్ టిక్కెట్ కూడా తనే తీసి యిచ్చాడు సురేష్‌కు. ఆ రోజు సాయంత్రంసురేష్‌ను గంగా-కావేరి ఎక్స్‌ప్రెస్ ఎక్కించాక వంద రూపాయలు యిచ్చి 'బేడాఘాట్' సీన్ కాని తన ప్రెజంటేషన్‌గా శిరీషకు యివ్వమన్నాడు మధు.

"మై స్వీట్ శిరీషా! నీ కోసం మీ అన్నయ్యకు నాలుగైదు వందలు ఖర్చు పెట్టాను. అమాయకుడినేమీ కాదు. ఈ దెబ్బతో నువ్వు నన్ను ప్రేమిస్తావు. ప్రేమించి తీరుతావు. ఆరు నెలల క్రితం పెన్ ఫ్రెండుగా పరిచయమై అమాంతంగా నా గుండెను లాక్కున్నావు" అనుకుంటూ ఆమె ఫొటోను గట్టిగా ముద్దెట్టుకొన్నాడు మధు. "అమాయకుడా' అమ్మాయిలాగా ఉత్తరాలు రాసిన పుణ్యానికే అయిదొందలు ఖర్చుపెట్టి కాశీని చూపించావ్" అనుకొంటూ ట్రైన్‌లో నవ్వుకొన్నాడు సురేష్. ●

---

అనకాపల్లి లాంటి నగరంలో పదిహేను రోజులు వరుసగా సెలవులు గడపడం అంటే కష్టమే.

నెల పూర్తయాకగాని ఆ నెల పుస్తకాలు కనిపించని గ్రంథాలయాలు, ప్రేక్షకుల్ని తలనొప్పితో బాధించడమే మాజీవిత ధ్యేయం-అన్నట్టుగా ప్రదర్శించే సినిమా హాళ్ళతో మూర్తి విసుగెత్తిపోయాడు.

# సెలవుల్లో



కొంపెల్ల సూర్యనారాయణ

తను ఈ సెలవులన్నీ ఎలా గడపాలా అని అతి తీవ్రంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు. ప్రతిరోజు రైల్వేస్టేషనుకు, ఆర్. టి. సి. బస్. స్టాండుకు వెళ్ళడానికి నిర్ణయించుకున్నాడు.

వచ్చే పోయే పాసింజర్లలో అందమైన ఆడవార్ని చూసూ ఆనందంగా ఫీలవసాగాడు. టైంకూడా చాలా చక్కగా గడిచిపోతుంది.

అందమైన అమ్మాయిలు ఒంటరిగా వస్తే విష్ చేసేవాడు. జంటగా వస్తుంటే ఆమె ప్రక్కనున్న మగాడ్నిచూసి ఈర్ష్యపడేవాడు. బస్సులోనో, ట్రెయిన్‌లోనో ఓరగా కూర్చున్న అమ్మాయిల్నిచూసి విష్ చేసేవాడు. బండి కదలగానే చేయిఊపుతూ టాటా చెప్పేవాడు. కొందరమ్మాయిలు నవ్వుకునేవారు. కొంద రదోలా చూసేవారు. మరికొందరు తిట్టుకునేవారు.

"మీది మద్రాసుకదూ?" ఒంటరి అమ్మాయిల్ని పలకరించేవాడు.

"...."కొందరు నిర్లక్ష్యంగా పోయేవారు.

"నన్ ఆఫ్ యువర్ బిజినెస్" అంటూ విసురుగా పోయేవారు కొందరు.

"అబ్బే మాది బెజవాడ" అని సమాధానం చెప్పేవాళ్ళు మరికొందరు.

సమాధానం చెప్పిందంటే ఎక్కడికొచ్చారు?ఏమిటి పని అని విసిగించేవాడు.

అన్ని రోజుల్ని సింహావలోకనం చేసుకుని మూర్తి చాలా బాధపడిపోయాడు.

"సెలవుల్లో కోర్సంతా చదవాలనుకుని గుడ్ బై చెప్పి ఇలా తిరిగితే ఒక్క అమ్మాయితోనూ స్నేహం కుదరలేదు." అంటూ అదోలా ముఖం పెట్టి బస్‌స్టాప్‌లో కూర్చున్నాడు. విజయనగరం నుంచి అపుడే బస్ వచ్చి ఆగింది. మూర్తి కళ్ళు జిగేల్‌మన్నాయి. తన అభిమాన సినీహీరోయిన్ కంటే చాలా చాలా అందంగా వుంది.

మూర్తి ఆమెను చూసి నవ్వాడు.

ఆమె అదోలా చూసింది.

ఆమె బస్ దిగుతుండగా ఎదురుగా వెళ్ళి చిన్నగా నవ్వాడు.

ఆమెకూడా నవ్వింది. ఆమె చేతిలో బరువుగా వ్రేలాడుతున్న సూట్‌కేస్ మూర్తికిచ్చింది.

తెలిసిన వాళ్ళెవరూ లేరని చుట్టూచూసి నిర్ధారణ చేసుకుని మూర్తి సూట్‌కేస్ పట్టుకున్నాడు. రొట్టె విరిగి నేతిలో పడబోతున్నందుకు లోలోన పొంగిపోతున్నాడు.

"విజయనగరంకదూ ?" మూర్తి ప్రశ్న.

"అవును" ఆమె సమాధానం.

"ఏంపేరు?" మూర్తి మరలా అడిగాడు.

"అరుంధతి" ఆమె సమాధానం.

అందమైన అమ్మాయి అందమైన నవ్వు. అందమైన పేరు. తియ్యటి గొంతు.

ఆమె తిన్నగా లవ్‌లీ బుక్ సెంటర్ వైపు నడిచింది. పుస్తకాలన్నీ చూసి మంచి నవలొకటి తీసుకుంది.

"అరే డబ్బులు తక్కువగా వున్నాయండి" అంది మూర్తి వైపు అదోలా చూస్తూ.

"నేను పే చేస్తాను" అంటూ చేతిలో సూట్‌కేసు క్రిందుంచి జేబులన్నీ తడిమి చిల్లరంతా కూడా లెక్కకట్టి పుస్తకానికి కావలసినదంతా చెల్లించాడు.

"థ్యాంక్స్" అరుంధతి కృతజ్ఞతలు చెప్పుకుంది.

"మెన్షన్ నాట్" వంకలు తిరిగిపోతూ సమాధానం చెప్పాడు మూర్తి.

"మాది నరసింగరావుపేట. ఏమీ అనుకోకపోతే కాస్త సహాయం ప్లీజ్" అంది అరుంధతి.

"దానికేం భాగ్యమా? అన్నట్టు 'పదండి' అంటూ సూట్ కేస్ చేతపట్టుకుని అరుంధతిని ఫాలో అయినాడు.

అరుంధతి ఇంటికి వచ్చేశారు.


**WISH TO SEEK ADMISSION INTO**

**B. E/B. Tech./M. B. B. S.**

JNTU/OSMANIA/REC-WARANGAL/AP MEDICAL COLLEGES
FOR SURE SUCCESS JOIN ENTRANCE COACHING IN

**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**

[Member, Indian Society for Training & Development]
Saraswathi Theatre Junction, VISAKHAPATNAM-530 020

**CLASSES : 24-5-80 to 8-7-80 (45 days)**

Total Coaching Fee : Rs. 200/- Total Hostel Fee : Rs. 340/.
Coaching Fee Concession is available to S C/S T Candidates
Separate Hostels for Boys and Girls

**C.K. Haranadha Rao,**
B.Sc., M.Tech., M.I.A.E., M.I.S.T.D., M.I.I.W., M.I.S.T.E., M.I.S.E.,
DIRECTOR.



**మెడికల్ & ఇంజినీరింగ్ ఎంట్రన్స్ కోచింగ్**

* క్లాసులు : 25–5–80 నుండి
* బాలురకు, బాలికలకు వేర్వేరు హాస్టల్సు
* పొన్నూరు, బాపట్ల, విజయవాడలలో పూర్ణా కోచింగ్ బ్రాంచీలు కలవు.

ప్రిన్సిపాల్ : గింజుపల్లి పూర్ణచంద్రరావు
M.A., M.Ed., LL.B., D.J.

పూర్ణా కాలేజి, గుంటూరు–2. ఫోన్ : 21223, 24677.



**ఊరగాయలకు అమూల్యమైన నూనెలు**

అగ్‌మార్కు కాబడిన

**A. S. బ్రాండ్ పప్పు నూనె**
**మెషన్ బ్రాండ్ నువ్వుల నూనె**

❋ ఊరగాయలను మెత్తబడనీయవు. ❋ బూజు పట్టనీయవు.
❋ చాలాకాలము నిల్వయుండును. ❋ అమితముగ రుచినికలుగజేయును

16, 4, 2 కేజీల డబ్బాలలో ప్యాకింగ్ చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్క్ సీలునుగమనించికొనుడు

డిపోలు : * దా. ఉళక్కి స్ట్రీట్ తెనాలి. ఫోన్ : 150
* 1-3-166, రాజా మొదలియార్ స్ట్రీట్.
కలాసిగుడ, సికింద్రాబాద్. ఫోన్ : 76160

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్ లలో మాఏజెంట్లు కలరు.

Manufacturers స్థాపితం : 1910

**అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట**

ఇండియాలో కెల్లా పెద్ద అగ్‌మార్క్ జింజిలీ ఆయిలు ప్యాకర్సు

మూర్తిని వరండాలో నిల్చోమని సూట్‌కేస్ పట్టుకుని అరుంధతి ఇంట్లోకి వెళ్ళింది.

"నాన్నా బైట మూటలు మోసే కూలీ కుర్రాడున్నాడు అర్ధ రూపాయిచ్చి పంపేయండి" అంది.

ఆమాటలు విన్న మూర్తికి పట్టరానంత కోపం వచ్చి దగా, మోసం అంటూ గొణుక్కున్నాడు.

అరుంధతి తండ్రి కూలి డబ్బు లివ్వడానికి బైటికి వచ్చేసరికి మూర్తి అక్కడ లేడు. ●


సినీ క్విజ్ పోటీ

తెలుగు సినీ క్విజ్ పోటీలో పాల్గొని రూ. 5,000 లు నగదు బహుమతులు గెలవండి! పోటీలో పాల్గొన్న సభ్యుల్లో ప్రతి నెలలో 5గురికి ఉచితంగా బెంగుళూరు నగర పర్యటన అవకాశం!! ఉచిత ఎంట్రీల కొరకు 30 పై. స్వంత చిరునామా కవరుతో వెంటనే వ్రాయండి.

విజయా బుక్ వరల్డ్,
40/1 ఏ.వి.రోడ్డు, బెంగుళూరు-2.

ఇంటివద్ద నేర్చుకోండి

వ్యాపార అక్కౌంటులు, 3 మాసముల పోస్టల్ ట్యూషన్. నెలకు రు. 10/-లు ఫీజు. సర్టిఫికెటు ఇవ్వబడును. ప్రాస్పెక్టసు ఉచితం.

Imperial Institutes (ND)
Doriwalan,
New Delhi-110 005.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవపర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 5/1, బ్రాడిపేట, గుంటూరు-2


# జన్మహక్కు



అద్దంకి లక్ష్మి

ఆదరాబాదరాగా బస్‌స్టాప్ చేరుకున్నాను. టైం చూస్తే తొమ్మిదింబావు అయింది.

"హల్లో! ఈ వేళ లేటయిందే!" తల ఎత్తి చూశాను. అతను శేఖర్.

"మీరు ఆఫీసుకి లీవు పెట్టారేమోరారనుకున్నాను." నన్ను చూసిన ఆనందంతో అన్నాడు.

"నాకు ఇంట్లో కొద్దిగా పనుండి లేటయింది. మీరెందుకు లేటు" అడిగాను.

"లేదు. తొమ్మిదింటి బస్సు రష్‌గా వుంటే వదిలేశాను." అన్నాడు కొంచెం తడబడుతూ.

ఇంతలో బస్సు రావటంతో జనాన్ని తోసుకుంటూ ఇద్దరం ఎక్కేశాము.

నాకీ ఉద్యోగం వచ్చి రెండు నెలలయింది. మా ఆఫీసు పది గంటలకు. నేను సరిగ్గా తొమ్మిది గంటల బస్సుకి వెళతాను. అతన్ని రోజూ చూస్తూనే వున్నాను. పాతికేళ్ళుంటాయి. నీట్‌గా వుంటాడు. నెమ్మదస్తుడు.

"ఇదిగో మీరు నిన్న కంగారుగా వెళుతూ ఈ జేబురుమాలు పడేసుకున్నారు" జేబురుమాలు ఇస్తూ బస్‌స్టాప్‌లో పలకరించాడు. అదీ పరిచయం! నేను గమనించలేదుగాని, నేను దిగిన స్టాపులోనే అతను దిగుతాడుట. మా ఆఫీసుకి మరో ఫర్లాంగు దూరంలో వాళ్ళ ఆఫీసు వుందిట ఆ పరిచయంతో నాతో అడపా దడపా మాట్లాడుతున్నాడు. ఎదుటివారు మాట్లాడితే మనం మాట్లాడకపోవటం మర్యాద కాదు గదా!

ఈ మధ్యగా అతనిలో కొంత మార్పు కనిపిస్తోంది. నాతో హుషారుగా మాట్లాడుతున్నాడు. నన్ను చూడగానే ముఖం విచ్చుకుంటోంది. మగవాడిలోని ఈ మార్పు ఆడది ఇట్టే గ్రహిస్తుంది!

నాల్గురోజుల తర్వాత—

"మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. సాయంత్రం పార్కుకి వస్తారా ఒక్కసారి" ఏదో నిశ్చయించుకున్నట్టు సీరియస్‌గా అడిగాడతడు.

"మీరేం మాట్లాడతారో నాకు తెలుసు. పార్కుకి ఎందుకు? రేపు ఆదివారంకదా మా యింటికి రండి. తీరుబడిగా మాట్లాడుకోవచ్చు" అన్నా.

ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. ఇంటికి ఆహ్వానిస్తానని అనుకోలేదులా వుంది.

"అయితే తొమ్మిదింటికల్లా వస్తా" అన్నాడు హుషారుగా.

అనుకున్నట్టుగానే అడ్రసు పట్టుకుని తొమ్మిదింటికల్లా వచ్చేశాడు. వరండాలో నుంచున్న నేను- రండి రండని ఆహ్వానించి లోపలికి తీసుకెళ్ళి సోఫా మీద కూర్చోపెట్టాను. మా యిల్లంతటినీ పరికించి చూస్తున్నాడు. ఇంతలో మా పరివారమంతా వచ్చారు.

"ఇదిగో ఈయనే మా శ్రీవారు. అసిస్టెంట్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. మా పాప లత. వీడు శంకర్. అదుగో ఆమె మా అత్తగారు. మామగారు పూజామందిరంలో వున్నారు."

మల్లెపూవులాటి అతని బట్టలకి మల్లే అతని ముఖం కూడా తెల్లగా పాలిపోయింది.

"కొంచెం పనుంది బజార్లో-వస్తా...." అంటూ లేచాడు.

"సరూ ఆయనకి కాస్త కాఫీ అయినా యిచ్చావా, కూర్చోండి అప్పుడే వెళ్తానంటారేమిటి" అంటున్నారు మావారు.

"ఏదో మాట్లాడాలన్నారు కదా...."

నామాట వినిపించుకోకుండా గబగబ బయటి కెళ్ళిపోయాడతను.

"మగాళ్ళంతా ఇంతే" అన్నా శ్రీవారిని ఉడికిస్తూ.

"మా జన్మహక్కు" అన్నారు, శ్రీవారు హుషారుగా విజిల్‌వేసి కన్నుకొడుతూ! ★